

నందిగామ : గులాబీ జెండాను ఎగురువేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కడ్తాల్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దశరథ్‌నాయక్, ఆనంద్, రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు



కొత్తూరు : మండల కేంద్రంలో గులాబీ జెండాను ఎగుర వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



షాబాద్: ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# రెపరెపలాడిన గులాబీ జెండాలు

- మండల కేంద్రాల్లో వేడుకగా దీక్షా దివస్
- జెండాలను ఎగురవేసిన నాయకులు
- కేసీఆర్ లేకుంటే.. తెలంగాణే లేదు : మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్, నవంబర్ 29: తెలంగాణ ఉద్యమ సారథి, ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నేరవేర్చిన యోధుడు తొలి ముఖ్యముంత్రి కేసీఆర్ లేకుంటే ప్రత్యేక రాష్ట్రమే వచ్చేది కాదని బీఆర్ఎస్ నాయకులు, కేసీఆర్ అభిమానులు అభిప్రాయపడ్డారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్, కొందుర్గు, చౌదరిగూడ, కొత్తూరు, నందిగామ, కేశంపేట మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా గులాబీ జెండాలను ఎగురవేసి తెలంగాణ ప్రజల ఐక్యతను చాటారు. రాష్ట్రాన్ని సాధించుకోవడంతో పాటు పదేండ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని, మన రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందంటే అది కేసీఆర్ పనితీరుకు నిదర్శనమన్నారు. మండల కేంద్రాల్లో గులాబీ జెండాలను ఎగురవేసిన అనంతరం నాయకులు, కార్యకర్తలు శంషాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొనడానికి తరలివెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు జిల్లెల వెంకట్‌రెడ్డి, చేగూరు పీఏసీఎస్ చైర్మన్ అశోక్, చేగూరు విఠల్, దేవేందర్‌యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మెండే కృష్ణ, బాల్‌రాజ్, దామోదర్‌రెడ్డి, శేఖర్, మల్లయ్య, శ్రీశైలం, అంతయ్య, బాలయ్య, రాంరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, ఆంజనేయులు, పెంటయ్యగౌడ్, సురేందర్, నర్సింహ, బుచ్చిగూడ వెంకట్‌రెడ్డి, పినమోని గోపాల్ ముదిరాజ్, లక్ష్మణ్‌నాయక్, పోమాలపల్లి భూపాల్‌రెడ్డి, చీపిరి రవియాదవ్, శ్రీనివాస్‌గౌడ్, అశోక్, రాఘవేందర్, సయ్యద్ హాఫీజ్, జబ్బార్, వెంకటేశ్, యాదయ్య, ఇస్మాయిల్, గణేశ్, శివరాజ్, హలీం, వెంకటయ్య, మన్యం, శ్రీనివాసు, సత్యం, గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



షాద్‌నగర్: పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



షాబాద్: షాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి



షాబాద్: చందనవెళ్లిలో జెండావిష్కరణలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నేత కొలన్ ప్రభాకర్‌రెడ్డి

**చేవెళ్ల నియోజకవర్గంలో..**

**షాబాద్** : తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్షా దివస్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని షాబాద్, చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాల్లో పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శంషాబాద్‌లో జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ... 2009 నవంబర్ 29న కేసీఆర్ దీక్షా దివస్ ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమనేత కేసీఆర్ ఆమరణ దీక్షతో సకల్పాన్ని తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఉద్యమం నాటి రోజులు త్యాగాలను గుర్తు చేసుకుంటూ బీఆర్ఎస్ జెండాలు ఆవిష్కరించామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత, షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, ఉద్యమకారుడు దేశమళ్ల ఆంజనేయులు, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు గూడూరు నర్సింగ్ రావు, ప్రభాకర్, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, పార్టీ నాయకులు కల్వకోల్ వెంకట్ యాదవ్, ఆరీఫ్, పోనమోని కేతన, రమేశ్‌యాదవ్, దర్శన్, సత్యం, కమ్మరి శ్రీను, ముఖ్రంఖాన్, నర్సింహారెడ్డి, రవూఫ్, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌యాదవ్, జయవంత్, నర్సింహాగౌడ్, అంజయ్య, రాంచంద్రారెడ్డి, సుదర్శన్, వెంకటయ్య, జంగయ్య, చాంద్‌పాషా, సూద యాదయ్య, పి.దర్శన్, భూపాల్‌రెడ్డి, మల్లేశ్, రాజూగౌడ్, అవిలాశ్‌గౌడ్, మాణిక్‌రెడ్డి, మొర శ్రీనివాస్, సురేందర్‌గౌడ్, డప్పు రాజు, రితీశ్‌రెడ్డి, పరమేశ్, ప్రవీణ్, అరవింద్, సత్తిరెడ్డి, లక్ష్మీనారాయణ, భాస్కర్, రాజు, శ్రీధర్‌రెడ్డి, నర్సింహులు, నరహరిరెడ్డి, వెంకటేశ్, ఎల్లయ్య, సత్యనారాయణ, శేరి రాజు, తోట శేఖర్, మాధవగౌడ్, మల్లేశ్, గని, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్ దీక్షతోనే..**

**కడ్తాల్ :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అమరణ దీక్షతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా 'తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో'... అనే నినాదంతో, కేసీఆర్ చేపట్టిన అమరణ దీక్ష 15 ఏండ్లు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కడారి రామకృష్ణ ఆధ్వర్యంలో 'కేసీఆర్ దీక్షా దివస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి, కేసీఆర్ చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లక్ష్మణాచారి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్యయాదవ్, మాజీ సర్పంచ్‌లు హరిచంద్‌నాయక్, తులసీరాంనాయక్, యాదయ్య, శ్వేతాభూనాథ్‌నాయక్, భాగ్యమ్మాజంగయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీలు మంజులాచంద్రమౌళి, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, రైతుబంధు సమితి మాజీ గ్రామాధ్యక్షుడు నర్సింహ, నాయకులు జంగయ్య, కృష్ణ, వెంకటేశ్, వినోద్, మహేశ్, శ్రీను, అంజి, రమేశ్, పవన్, మల్లేశ్, సురేశ్, శ్రీకాంత్, సాయి, అమ్జాద్, కృష్ణయ్య, పాండు, రాజు, గణేశ్, లింగం, రాజశేఖర్, సుమన్, జగన్, సక్రు, మురళీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**దీక్షా దివస్‌కు తరలిని నాయకులు**

**యాచారం :** దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో శుక్రవారం శంషాబాద్ తరలివెళ్లారు. శంషాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ తల్లికి, తెలంగాణ విద్యార్థి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భాష, మండల నాయకులు మహ్మద్ ఖాజు, గోపాల్, శివకుమార్, యాదయ్యగౌడ్, వెంకటేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్: నక్కలపల్లిలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ శ్రేణులు



యాచారం: దీక్షా దివస్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



షాబాద్: హైతాబాద్‌లో బీఆర్ఎస్ జెండావిష్కరణలో పాల్గొన్న పార్టీ అధ్యక్షుడు గంగిడి భూపాల్‌రెడ్డి



షాబాద్: కుమ్మరిగూడలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్



చౌదరిగూడ : గులాబీ జెండాను ఎగురువేస్తున్న నాయకులు



చేవెళ్ల టౌన్: చేవెళ్లలో బీఆర్ఎస్ జెండావిష్కరణలో పాల్గొన్న పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్, మంగలి బాల్‌రాజ్, దేశమళ్ల ఆంజనేయులు తదితరులు



మొయినాబాద్: బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి తదితరులు



మొయినాబాద్: శంషాబాద్‌లో నిర్వహించిన దీక్షా దివస్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



షాబాద్: హైతాబాద్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

## ప్రజా ఉద్యమాలకు తలొగ్గిన ప్రభుత్వం

ఆమనగల్లు, నవంబర్ 29 : ప్రజా ఉద్యమాలకు రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గిందని బీఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పీటీసీ సభ్యురాలు నేనావత్ అనురాధ అన్నారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో గతంలో ఏర్పాటు చేస్తామన్న ఫార్మా కంపెనీ కోసం భూసేకరణను రద్దు చేస్తున్నట్లు నోటిఫికేషన్ ఇవ్వడం ఆ ప్రాంత గిరిజన రైతులు, బీఆర్ఎస్ పార్టీ గిరిజన సంఘాల ఐక్య విజయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని ఆమె సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, సీనియర్ నాయకులు రాములు, రమేష్‌నాయక్, వెంకటేష్, గణేష్, మద్దూరి ఆనంద్, గణేష్‌నాయక్, మహిళ నాయకురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ నేనావత్ అనురాధ

**గిరిజనుల పోరాటంతోనే..**

**కడ్తాల్** : వికారాబాద్ జిల్లా లగచర్ల తండా గిరిజనులు చేసిన పోరాటాలతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి, ఫార్మా సిటీ కోసం చేపట్టిన భూసేకరణను రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించిందని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పచ్చని పొలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా కంపెనీల ఏర్పాటు చేయడాన్ని లగచర్ల, పోలేపల్లి తదితర తండాల గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ సర్కార్‌కు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

## తప్పల్లేకుండా సర్వే వివరాలు నమోదు చేయాలి

ఇబ్రహీంపట్నం రూరల్, నవంబర్ 29 : తప్పుల్లేకుండా ఆన్‌లైన్‌లో సర్వే వివరాలు నమోదు చేయాలని ఎంపీడీవో వెంకటమ్మ అన్నారు. మండల పరిధిలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న ప్రక్రియను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు మనో హర్, గణాంక అధికారి కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సర్వే వివరాలు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీవో వెంకటమ్మ

## ఆర్టీసీ కార్మికులకు వనభోజనం



వనభోజనంలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది కుటుంబీకులు

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 29 : ఆర్టీసీని లాభాల బాటలో నడిపేందుకు కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకటనర్సప్ప అన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రతి ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర ఉద్యోగులకు కుటుంబసమేతంగా భాగస్వాములను చేస్తూ వనభోజనాలు ఏర్పాటు చేయాలనే ఆదేశాలతో శుక్రవారం ఇబ్రహీంపట్నం డిపో ఆవరణలో కార్మికులకు వనభోజనాల కార్యక్రమం నిర్వహించినట్లు డీఎం నర్సప్ప తెలిపారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## నిందితుడికి జైలు శిక్ష

యాచారం, నవంబర్ 29: నిర్లక్ష్యంగా బైకు నడిపి రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతికి కారణమైన నిందితుడికి ఇబ్రహీంపట్నం కోర్టు శుక్రవారం శిక్ష విధించింది. సీఐ నరసింహారావుకు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని తక్కళ్లపల్లితండాకు చెందిన వర్త్య గాగి, వర్త్య హనుమ దంపతులు తక్కళ్లపల్లి సమీపంలో ఉన్న ఓ ఫామ్‌హౌస్‌లో కూలీలుగా పని చేస్తున్నారు. ఏపీలోని ప్రకాశం జిల్లా రాజులపాలెం గ్రామానికి చెందిన సొరకాయల శ్రీను, లోకసాని లక్ష్మీనారాయణలు సికింద్రాబాద్‌లో నివాసముంటున్నారు. 2019 జూన్ 11న వారు బైకుపై హైదరాబాద్ నుంచి మాల్ వైపు వెళ్తున్న క్రమంలో రోడ్డు దాటుతున్న వర్త్య హనుమను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో నిర్లక్ష్యంగా బైకు నడిపి వ్యక్తి మృతికి కారణమైన సొరకాయల శ్రీను (41)కు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించింది. బైక్‌పై తన వెంట ఉన్న లోకసాని లక్ష్మీనారాయణ (35) కు రూ.వేయి జరిమానా విధిస్తూ జడ్జి తీర్పును వెల్లడించారు.

### డిసెంబర్ 10న మాదిగల మహాసభ

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 29 : నియోజకవర్గ కేంద్రంలో డిసెంబర్ 10న నిర్వహించ తలపెట్టిన మాదిగల మహాసభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం జేఏసీ నాయకులు ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. డిసెంబర్ 10న నిర్వహించే మాదిగల మహాసభకు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, పలువురు ముఖ్య వక్తలు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, పరమేశ్, బాబు, ఎంఎస్సీ జిల్లా అధ్యక్షుడు నర్సింహ, నాయకులు పురుషోత్తం, కృష్ణ, దాసు, నర్సింహ, శ్రీకాంత్, సతీశ్, జగన్, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అస్వస్థతకు గురైనా పట్టించుకోని సర్కార్

షాద్‌నగర్‌టౌన్/షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 29: గురుకుల, సంక్షేమ వసతిగృహాలు, జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో నాణ్యత లేని భోజనం చేసిన విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌తో అస్వస్థతకు గురవుతున్నా సర్కార్ ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. పట్టణంలోని పలు వసతి గృహాల్లో శుక్రవారం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, విద్యార్థుల ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శివ, మహేందర్, గణేష్ పాల్గొన్నారు.



వసతి గృహంలోని ఆహారాన్ని పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్

## కుష్టు వ్యాధి నివారణపై అవగాహన అవసరం



ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్న ప్రభుత్వ దవాఖాన వైద్యాధికారి నరేందర్

ఆమనగల్లు, నవంబర్ 29 : కుష్టు వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆమనగల్లు ప్రభుత్వ దవాఖాన వైద్యాధికారి నరేందర్ సూచించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి అనుమానితులను ఎలా గుర్తించాలనే విషయాలపై ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు ఆయన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుంచి 15 వరకు మండలంలో సాగుతుందని తెలిపారు. ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కుటుంబ నియంత్రణలో భాగంగా డిసెంబర్ 2న కందుకూర్ పీహెచ్‌సీలో వేసక్టమీ ఆపరేషన్ శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. వివరాలకు ఆమనగల్లు దవాఖానలో సంప్రదించాలని కోరారు.

### విద్యార్థులకు యూనిఫారాలు అందజేత



విద్యార్థులకు యూనిఫారాలను అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 29 : మండల పరిధిలోని విఠ్యాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాయికల్ టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో అందించిన యూనిఫారాలను గ్రామ మాజీ సర్పంచ్ జయశ్రీ చంద్రశేఖర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టోల్‌ప్లాజా యాజమాన్యాన్ని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు వాహబ్, లింగం, జనార్దన్, సందీప్, నర్సింహులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఓపెన్ ప్రవేశాల గడువు పొడగింపు

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 29: అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని తట్టిఅన్నారంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం గడువును పొడగించినట్టు పాఠశాల కోఆర్డినేటర్ కొండల్‌రెడ్డి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఎలాంటి విద్యార్హత లేకపోయినా పది పరీక్షలకు హాజరు కావొచ్చని, పదో తరగతి ఉత్తీర్ణులైన వారు ఇంటర్మీడియెట్ పరీక్షలు రాయొచ్చని చెప్పారు. ప్రవేశాల గడువును డిసెంబర్ 12వ తేదీ వరకు పొడగించినట్టు పేర్కొన్నారు. అడ్మిషన్ కోసం నేరుగా పాఠశాలలో సంప్రదించాలని, ఇతర వివరాలకు 9618882499, 8309523574 నంబర్లలో తెలుసుకోవచ్చని చెప్పారు.

### సబ్సిడీపై సూక్ష్మ, సేద్య వ్యవసాయ పరికరాలు

కడ్తాల్, నవంబర్ 29 : ఉద్యాన పట్టు పరిశ్రమ పంటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై సూక్ష్మ, సేద్య పరికరాలను అందిస్తున్నదని మండల ఉద్యాన అధికారి సౌమ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట సాగులో భాగంగా స్ప్రింక్లర్ సెట్‌ను 75 శాతం సబ్సిడీపై అందజేస్తున్నట్లు తెలిపారు. రైతు రూ.7,500 డీడీ రూపంలో ప్రభుత్వానికి చెల్లించాలని తెలిపారు. డ్రిప్‌పై ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం, ఇతరులకు 80 నుంచి 90 శాతం రాయితీ లభిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## జీవాలకు టీకాలు

షాబాద్, నవంబర్ 29: మండల పరిధిలోని కుమ్మరిగూడ, కక్కులూర్ గ్రామాల్లో సిబ్బందితో కలిసి గొర్రెలు, మేకలకు శుక్రవారం పశువైద్యాధికారి స్రవంతిపారుడు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది బాల్‌రాజ్, కృష్ణ, బలరాం, శ్రీకాంత్, రాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించాలి

ఆమనగల్లు, నవంబర్ 29: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఉన్న శ్మశాన వాటికకు (దళితుల) ప్రహరీ నిర్మించాలని శుక్రవారం వార్డు కౌన్సిలర్ బైకని యాదమ్మ మున్సిపల్ చైర్మన్ వసంతకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, నాయకులు శ్రీశైలం యాదవ్ ఉన్నారు.

### నేడు ద్విచక్ర వాహనాలకు వేలం పాట

చేవెళ్లటౌన్, నవంబర్ 29: వివిధ కేసుల్లో పట్టుబడిన నాలుగు ద్విచక్ర వాహనాలను శనివారం చేవెళ్ల ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వేలం వేస్తున్నామని ఆ శాఖ ఎస్సై ఖాజా మైనొద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొత్తూరు, నవంబర్ 29 : 11 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ రమేశ్‌గౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. మల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మల్లాపూర్, గూడూరు, కుమ్మరిగూడ గ్రామల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.